హంస వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణుల అభయం

-7లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 19, ఏప్రిల్ 2024 | 8 పేజీలు

ఆడబిడ్డగా..
అర్థిస్తున్నా..

- మాకు న్యాయం చేయండి
- షర్మిలారెడ్డిని ఎంపీగా గెలిపించాలని పులివెందులలో ఎన్నికల ప్రచారం..
- సునీతారెడ్డికి అడుగడుగునా జనం నీరాజనం

విశాలాంధ్ర-పులివెందుల: మాకు న్యాయం చేయండి ఆడబిడ్డగా అర్థిస్తున్నానంటూ డాక్టర్ సునీత రెడ్డి భావోద్వేగ ప్రకటన చేశారు. పులివెందుల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని వైయస్ షర్మిలారెడ్డి తరపున గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీతారెడ్డి మాట్లాడుతూ నా తండ్రిని అతి కిరాతకంగా గొడ్డలితో నరికి నరికి చంపారన్నారు. హత్యసరిగి ఐదేళు కావస్తున్నా ఇంతవరకు తమకు న్యాయం జరగలేదని సునీత రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వివేకాను చంపించిన హంతకులు కళ్లెదుటే తిరుగుతున్నా జగనన్న ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధిస్తోందన్నారు. తమ కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తున్నానన్నారు. హంతకులు ఎవ్వరు కూడా చట్టసభలకు వెళ్లకూడదన్నదే తమ అభిప్రాయం అన్నారు. అందుకే షర్మిలారెడ్డి పార్లమెంట్ అభ్యర్థినిగా పోటీ చేస్తున్నారని, ఆమె గెలుపు కోసం తాను కూడా ప్రచారం చేస్తున్నానన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికలలో షర్మిలా రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, అలాగే ఓటు అనే -2లో

జిల్లాలోమొదలైన...
నామినేషన్ల ఘట్టం

మొదటి రోజే నామినేషన్ వేసిన కడప ఎంపీ అభ్యర్థి రూపేష్ రెడ్డి.

2 పార్లమెంట్

9 అసెంబ్లీకి నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర బ్యూరో,కడప: సార్వత్రిక ఎన్నికలు - 2024 కు సంబంధించి జిల్లాలో మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్ర యు మొదలైంది. కేంద్ర ఎన్నికల కమీషన్ సార్వత్రిక ఎన్నికలు - 2024 నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో గురువారం ఉదయం జిల్లాలో నామినేషన్ల ఘట్టాన్ని ప్రారంభించారు. కడప పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి జిల్లా ఎన్నికల అధికారి, కడప పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా తన ఛాంబర్ లో ఎన్నికల పబ్లిక్ నోటీసు విడుదల చేయడం జరిగింది. అలాగే జిల్లాలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో ఆర్వోలు పబ్లిక్ నోటీసు విడుదల చేయగా ఉదయం 11.00 గంటలకు ప్రారంభయిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మధ్యాహ్నం 3.00 గంటల వరకు కొనసాగింది.

మొదటిరోజు నామినేషన్ దాఖలు: కడప పార్లమెంటు నియోజకవర్గానికి తెలుగుదేశం నుంచి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి షేక్ చాన్ భాష లు నామినేషన్ లు దాఖలు చేశారు. వీరితోపాటు నుంచి మైదుకూరు వైసీపీ అభ్యర్థిగా శెట్టిపల్లి రఘురామిరెడ్డి. జమ్మలమడుగు బీజేపీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డిలు నామినేషన్ దాఖలు చేశారు. వీటితోపాటు మరో ఏడు మంది పలు నియోజకవర్గాల నుంచి నామినేషన్ దాయడం చేయడం జరిగింది.

వివేకా హత్య గురించి మాట్లాడొద్దు: కోర్టు ఆదేశాలు

విశాలాంధ్ర- కడప: దివంగత మాజీమంత్రి వై.ఎస్. వివేకానందరెడ్డి హత్య గురించి ఎవ్వరూ మాట్లాడ వద్దని కడప ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీదేవి ఇంజక్షన్ ఆర్డర్స్ జారీ చేశారు. ఈ మేరకు ఏ పి.సి.సి అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల, వివేకానందరెడ్డి కుమార్తె ఎన్ సునీతారెడ్డి, ప్రతిపక్షనేత ఎన్ చంద్రబాబు నాయుడు, బి.జె.పి రాష్ట్ర అధ్యక్షురాలు డి పురందేశ్వరి , తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ , జనసేన అద్యక్షుడు పవన్ లను వివేకా హత్య పై ప్రస్తావించ వద్దని కోర్టు ఆదేశించారు. వై.సి.పి జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ కె సురేష్ బాబు వివేకా హత్య కేసుకు సంబంధించి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎం.పి వై.సి.పి అభ్యర్థి, ప్రస్తుత ఎం.పి వై.ఎస్ అవినాష్ రెడ్డి ల పై పదే పదే విమర్శిస్తున్నారని వారి పై చర్య తీసుకోవాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టులో పిటీషన్ దాఖలు -7లో

ప్రజలంతా సీఎం జగన్ వైపే
ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి వైపే ఉన్నారని వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కడప నియోజకవర్గ అభ్యర్థి -7లో

పోలింగ్‌కు పగడ్బందీ ఏర్పాట్లు

- ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:

మే 13వ తేదీ జరిగే సాధారణ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో 2024 సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఎం సి సి ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమస్యలు పరిష్కరించడం జరుగుతోందన్నారు. ఈ ఎన్నికలను మోనిటర్ చేసేందుకు కలెక్టరేట్లో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు నోటిఫికేషన్ రావడం జరిగిందని నేటి నుంచి మే 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుం దన్నారు. 26వ తేదీన స్క్రూటీని 29వ తేదీన మిత్రురాలు ఉంటుం దన్నారు. 29 తర్వాత నియోజక వర్గాల వారీగా ఎంత మంది అభ్యర్థులు బరిలో ఉండేది తెలుస్తుందన్నారు. మొదటిరోజు నామినేషన్లకు సంబంధించి పార్లమెంటుకు రెండు, రాజంపేట అసెంబ్లీకి 2 నామినేషన్లు, మదనపల్లె-1, పీలేరు-4, కోడూరు 1, తంబళ్ల పల్లె-1 మొత్తం 11 నామినేషన్లు రావడం జరిగిందన్నారు. పార్లమెంటు నామినేషన్లకు సంబంధించి జిల్లా కలెక్టరేట్లో ఆరో ఛాంబర్ నందు స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తం ఎలక్షన్ కమిషన్ గైడ్లైన్స్ ప్రకారం స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్లు తీసుకునే సమయంలో తప్పకుండా వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ఎన్నికల కమీషన్ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో గురువారం జిల్లాలో ప్రశాంతంగా -7లో

ఇంటింటి ప్రచారంలో విజయ జ్యోతి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పోరు మామిళ్ల రోడ్డు నెల్లూరు రోడ్డు లోఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ డి విజయ జ్యోతి ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఒక్కసారి ఎమ్మెల్యేగా విజయ జ్యోతిని ఎంపీగా షర్మిలారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా కల్పిస్తుందన్నారు. అంతేకాకుండా వికలాంగులకు 6000 రూపాయలు వితంతువులకు వృద్ధాప్యులకు 4000 రూపాయలు ప్రతినెల ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇస్తుందన్నారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ ఇండ్లు లేని పేద కుటుంబాలకు 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. ఇవన్నీ జరగాలంటే కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి వేయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులు బానోతు సుజాత యూత్ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, పగడాల నరసింహ, బండి జకరయ్య, కదిరయ్య సుధాకర్ రెడ్డి, ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ వీడిన వారు పదవులకు రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-సిద్దవటం : వైసీపీ ప్రభుత్వంలో పదవులు పొంది ప్రస్తుతం టీడీపీ పార్టీలో చేరిన వారు తమ పదవులకు రాజీనామా చేయాలని సిద్దవటం మండల ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ, సింగిల్విండో అధ్యక్షులు జ్యోతి జగదీష్ కుమార్ రెడ్డి, సింగిల్విండో డైరెక్టర్ ఖాజాపీరాన్, భాకరాపేట సర్పంచ్ తుర్రా చిన్నక్క, ఉప సర్పంచ్ వంటి నాయకులు పార్టీ మారడం జరిగిందన్నారు. పార్టీ మారినప్పుడు వైసీపీ ప్రభుత్వంలో పొందిన పదవులు వారికి ఎందుకని ప్రశ్నించారు. వైసీపీ పార్టీ నుంచి ఇతర పార్టీలోకి వెళ్లిన తక్షణమే వారు ఆ పార్టీలో వచ్చిన పదవులకు రాజీనామ చేస్తే బాగుంటుందన్నారు. పార్టీని వీడి పదవులు అంటిపెట్టుకునేందుకు వారికి సిగ్గు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ చీకటి పాలనను తరిమికొట్టండి

విశాలాంధ్ర-పులివెందుల: వైసీపీ చీకటి పాలనను తరిమి కొట్టాలని టీడీపీ నేతలు మారెడ్డి మేఘనరెడ్డి, మారెడ్డి సాహితీరెడ్డి అజ్జుగుట్టు రవితేజరెడ్డిలు పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో వారు పులివెందుల పట్టణ పరిధిలోని ఎస్‌బిఐ కాలనీతో, నారాయణ కళాశాల తదితర ప్రాంతాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగుతోందన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ ఎన్డీఏ (టిడిపి) అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, అలాగే కడప లోకసభ అభ్యర్థి భూపేష్‌రెడ్డిల సైకిల్ గుర్తు వేసి, వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మారెడ్డి జోగిరెడ్డి, మారెడ్డి జయభరత్‌రెడ్డి, అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, పాల్గొన్నారు.

తెలుగు యువత అధికార ప్రతినిధిగా సింగన పరశురాం

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధిగా రాజంపేట మండలం, మిట్టమీద పల్లి గ్రామ పంచాయతీ, సింగనవారిపల్లెకు చెందిన సింగన పరశురాంను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు తన మీద నమ్మకముతో ఇచ్చిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా అహర్నిశలు పార్టీ కోసం పని చేస్తానన్నారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు చమర్తిజగన్మోహన్ రాజుకు, కృతజ్ఞతలు తెలిపారు.

రాజంపేట అభివృద్ధి అమరన్నతోనే సాధ్యం

విశాలాంధ్ర -రాజంపేట: ప్రతినిత్యం ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపించే నాయకుడు, నియోజకవర్గ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న వైసీపీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌పి మైనార్టీ విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శి, మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ గౌస్ బాషా అన్నారు. గురువారం వైఎస్ఆర్సి పి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆకే పాటి అమర్నాథ్ రెడ్డికి తన అనుచరులతో, ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి తన మద్దతును తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం తోనే సాధ్యమవు తుందన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారన్నారు. సయ్యద్ గౌస్ బాషా ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని అమరన్న పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మరోసారి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు ఎంపీటీసీ నాగా చంద్రశేఖర్ రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు ముజఫర్ అహ్మద్, న్యామతుల్లా,ఎస్ఎండి కరీం,మోషన్ ఖాన్,మౌలానా, చాన్ బాషా, మహమ్మద్ అలీ, నజీర్ భాష పాల్గొన్నారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిన 150 కుటుంబాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట గ్రామ పంచాయతీలోని బలిజపల్లి పరిసర ప్రాంతాలలోని వారు 150 కుటుంబాల వారు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రథసారథి డైనమిక్ లీడర్ సౌమ్యుడు ముక్కా రూపానందరెడ్డి అధ్వర్యంలో టిడిపి లో చేరారు.టిడిపి లో చేరిన అరిగాలల గోవిందు,కటారు మణి,రమణ, తిరుమల శెట్టి శీను,గునిపాటి శివ, సుబ్రమణ్యం, వెంకట రమణ, సుబ్బయ్య,సునీల్,యతీష్, గుణ,శివ, సంతోష్ తదితరులు టిడిపి లో చేరారు.వీరికి రూపానందరెడ్డి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు కష్టపడి సమర్థవంతంగా పనిచేసిన వారికి పార్టీలో ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు.జనసేనపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమా ర్ రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రగతికి బాటలు వేయాలని కోరారు. సామాజిక న్యాయం చంద్రబాబునాయుడు తోనే సాధ్యమన్నారు.ఎన్నికల్లో వైసిపి దౌర్జన్యాలను ఎదుర్కోవడానికి మనమంతా కలిసి సిద్ధంగా ఉండా లని పిలుపునిచ్చారు.కూటమి జెండా ఎగురవేయాలని కోరారు.కూటమిని ఓడించ దం అసాధ్యం అన్నారు. టిడిపి కూటమి ముందు వైసిపి ఆటలు సాగవ్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రూపానందరెడ్డి, తనయుడు సాయి వికాస్ రెడ్డి, పొన్నాటి వాసుదేవరెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, గునిపాటి చెన్నరాయుడు, కిరణ్,అనుమలగుండం చంద్రమోహన్, గంగరాజు వెంకటేశ్వరరాజు,కల్లా చలపతి,కటారి మణి,రమణ, బిజెపి నాయకులు పులపత్తూరు రామసుబ్బారెడ్డి, తిరుమలశెట్టి మణి,లావులూరి మల్లిఖార్జున పాల్గొన్నారు.

మాల మహానాడు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాల మహానాడు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం వేడుకల్లో నూతన అధ్యక్షులు తిరుపాల్ మాట్లాడుతూ మాల మహానాడు నూతన కమిటీని నాయకుడిలా కాకుండా సేవకుడిలా పనిచేసే జాతి కోసం కృషి చేస్తానని అన్నారు.తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ అందరినీ కలుపుకుని ముందుకు సాగుతూ సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. మాలమహానాడులో ప్రతి ఒక్కరూ నాయ కుడంటే సేవకుడిగా భావించడం జరు గుతోందన్నా రు. ఇదే స్ఫూర్తితో తాము సేవకుడిగా ఉంటూ తమ వర్గానికి అన్ని విధాల చేయూతనం దించడం జరుగుతోం దన్నారు. గతంలోజమ్మలమడు గుకు చెందిన గిరి నెల్సన్ కుమార్ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ ఇటీవ ల అనారోగ్యంతో మృతి చెందడం జరిగిం దన్నారు. ఈ క్రమంలో మాలమహా నాడు రాష్ట్ర అధ్యక్షులు కిశోర్ చౌరవతో దివంగత గిరి నెల్సన్ కుటుంబాన్ని ఆదుకోవడంపై ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన తరుణంలో సంఘం నియమనిబంధనలకు లోబడి, అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. జిల్లా సంఘం సభ్యులంతా ఒకే కుటుంబ సభ్యులుగా భావిస్తూ చేపట్టే కార్యక్రమా లు విజయవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చా రు. అనంతరం ఆయన మాలమహానాడు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆడబిడ్డగా అర్థిస్తున్నా..

(మొదటి పేజీ తరువాయి) ఆయుధంతో దోషులకు బుద్ధి చెప్పాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

సునీతకు జన నీరాజనం: పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ఎన్నికల ప్రచారానికి గురువారం శ్రీకారం చుట్టింది. కడప లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిని వైఎస్ షర్మిలారెడ్డి తరుపున మాజీ మంత్రి వివేకా కుమార్తె సునీతారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారం విచ్చేసిన సునీతమ్మకు జనం నీరాజనం పట్టారు. ముందుగా స్థానిక వినాయక గుడిలో సునీతారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి పట్టణ పురవీధుల గుండా ఎన్నికల ప్రచారం చేశారు. కడప లోక్‌సభ అభ్యర్థిని షర్మిలారెడ్డి అలాగే కాంగ్రెస్ అభ్యర్థుల హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని సునీతారెడ్డి అభ్యర్థించారు. ఆమె వెంట విశేష సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అంశాల కరపత్రాలను మహిళలు పంపిణీ చేశారు. ఒక వైపు ప్రచార వాహనం, మరో వైపు డప్పుకళాకారుల వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. ఎన్నికలు పూర్తయ్యే వరకు పులివెందుల పట్టణంతో పాటు పల్లెటూళ్లలో కూడా సునీతారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని ఆ పార్టీ వర్గీయులు ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రజలు కూడా సునీతారెడ్డికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆమె వెంట వివేకా సతీమణి సౌభాగ్యమ్మ, మాజీ పార్లమెంటు సభ్యులు తులసిరెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

అభివృద్ధి రథసారథి చంద్రబాబుకు పట్టం కట్టండి

విశాలాంధ్ర-పులివెందుల: అభివృద్ధి రథ సారథి చంద్రబాబుకు మరోసారి పట్టంకట్టండి అంటూ పులివెందుల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బిటెక్ రవి సోదరులు మారెడ్డి జోగిరెడ్డి, మారెడ్డి జయభరత్‌రెడ్డి, బిటెక్ రవి కుమారుడు రామ్‌రెడ్డిలు కోరారు. ఎన్నికల నేపథ్యంలో గురువారం వారు సింహాద్రిపురం మండల పరిధిలోని పైడిపాలెం, నంద్యాల పల్లె,చవ్వారిపల్లె గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అసమర్థ విధానాల వల్ల రాష్ట్రం సర్వనాశన మైందన్నారు. అప్పుల ఊబి నుంచి గట్టెక్కించాలంటే చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు.. రాబోయే ఎన్నికల్లో పులివెందుల ఎమ్మెల్యేగా బీటెక్ రవి, ,కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డిల సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సింహాద్రిపురం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్నపల్లెలో అభిషేక్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం పార్నపల్లె గ్రామంలో గురువారం వైసీపీ మండల ఇన్‌చార్జి డాక్టర్ అభిషేక్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆయన గడప గడపకు వివరించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అలాగే కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపవరంలో రాచమల్లు ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గోపవరం పంచాయతీలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయనకు గోపవరం పంచాయతీ వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అవినాష్ రెడ్డిని, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. గోపవరం గ్రామ పంచాయతీలో ప్రతి గడపను తొక్కి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అదేవిధంగా ప్రొద్దుటూరులో తాను చేసిన అభివృద్ధితో పాటు వ్యక్తిగతంగా సహాయపడిన విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులతో పాటు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

భారీగా వెండి, బంగారం ఆభరణాలు స్వాధీనం

విశాలాంధ్ర - బద్వేలు : నియోజకవర్గ పరిధిలోని నెల్లూరు కడప జిల్లా సరిహద్దు పిపి కుంట చెక్‌పోస్టు వద్ద గురువారం ఉదయం సాధారణ ఎన్నికల సందర్భంగా వాహన ముల ను తనిఖీ చేస్తుండగా సీక్వెల్ గ్లోబల్ ప్రీసియస్ లాజిస్టిక్స్ అను కంపెనీ కి చెందిన బొలెరో వాహనమును నిలిపి తనిఖీ చేయగా అందులో బంగారు మరియు వెండి వస్తువులను సుమారు 29 కేజీ లను కనుగొనడం జరిగింది.. పట్టుబడిన బంగారం వెండి విలువ సుమారు 5 కోట్లు ఉంటుంది.సాధారణ ఎన్నికల సందర్భం గా అధిక మొత్తంలో బంగారు మరియు వెండి ఆభరణాలను ట్రాన్స్ పోర్టు చేస్తున్న కారణంగా సమర్పించిన ఇతర పత్రాలు సరైనవి అవునా కాదా అని నిర్ధారించుకొని తదుపరి చర్య గురించి ఆభరణా లను అన్నిటినీ ఫ్లయింగ్ స్క్వాడ్ రెవెన్యూ అధికారుల సమక్షంలో సీజ్ చేసి ఆదాయ పన్ను అధికారులకు జీఎస్టీ వారికి అప్పగించడం జరుగుతుంది. బద్వేల్ రూరల్ సీఐ విక్రమ్ సింహ, ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఈ తనిఖీలో సీఐ విక్రమ సింహ, ఎస్ఐ రవికుమార్, హెడ్ కానిస్టేబుల్ పిపి యాదవ్, పిసి సిద్ధారెడ్డి, హెచ్‌సి లక్ష్మీనారాయణ, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది అగ్రికల్చర్ ఆఫీసర్ కరీం, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం ప్రారంభించిన కోటపాటి సుబ్బమ్మ

విశాలాంధ్ర- సిద్ధవటం : అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి కోటపాటి సుబ్బమ్మ ప్రచారం సిద్ధవటం మండలం మాచుపల్లిలో ఘనంగా ప్రారంభమైంది. ఇంటింటికి వెళ్లి మే నెల 13వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో సింహం గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కోటపాటి సుబ్బమ్మ మాట్లాడుతూ రాజంపేట దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోక కుంటు పడిందని, ఇంతవరకు అధికారాన్ని అనుభవించిన నాయకులు రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి పైన శ్రద్ధ వహించకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. రాజంపేట నియోజకవర్గం ప్రజలు నన్ను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు మేలు చేసే అవకాశం తనకు ఉందని సుబ్బమ్మ తెలిపారు. నాకు ఒక అవకాశం ఇవ్వాలని, ఆడబిడ్డ మీ ముందుకు రావడం జరిగిందని అందరు ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు ఓబయ్య, లక్ష్మి, హరిత, ఓబులేష్, శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : వేసవిలో పెట్రోల్ బంకుల వద్ద పని చేస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి, నిర్లక్ష్యంగా ఉంటే పెను అగ్నిప్రమాదాలు సంభవిస్తాయని ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమైన 5వ రోజు గురువారం పెండ్యాల విజయ్ కుమార్ చెందిన పెట్రోల్ బంకు లో పనిచేస్తున్న కార్మిక సిబ్బందికి కరపత్రాలు అందజేసి ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించి వారిచే డెమో చేయించామన్నారు. కళ్యాణి అపార్ట్మెంట్ లో చిన్నచిన్న అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్షేత్ర స్థాయిలో క్లుప్తంగా వివరించారు.ఫైర్ సిబ్బంది పి.వెంకట సుబ్బ య్య, వి శేషయ్య (ఎల్ఎఫ్), బి నవీన్ కుమార్,డి ప్రదీప్ కుమార్ (డిఐ), వెంకటేష్ రాజు, వి సురేష్, ముని నాయక్ (ఫైర్ మేన్) పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన



విశాలాంధ్ర-కడప : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 18.04. 2024 తేదీ సాయంత్రం కడప సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో పుష్పగిరి ఐ హాస్పిటల్ నందు పనిచేయుచున్న సిబ్బందికి, డాక్టర్లకు అగ్ని ప్రమాదాలు జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమము నందు యూనిట్ హెడ్ సూర్యప్రకాష్ సురేష్ లు వారి సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీలోకి ఆగని వలసలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం మాచగారిపల్లె కి చెందిన గుడేశలపల్లి ఓబులేసు (గుండయ్య), రామ్ మోహన్, సుదర్శన్, వీరారెడ్డి, నారబోయిన బాల, బాలెంకట్రెడ్డి, రాజా రావు, అంకయ్య, నడిపిఒబయ్య, (కరుణాకర్, జయరాజు,రాజేష్,రత్నమయ ఎంపీటీసీ (బ్రదర్స్), ఆనంద్ మరియు వారి అనుచర వర్గం దాదాపు 70 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గ ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యం లో టీడీపీ లోకి చేరినారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీమయ్య, పోలి రెడ్డి, కిషోర్ ,మల్లి ఖార్జున, గోవింద రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా చాపాడు మండలం రాజు వారి పేట కి చెందిన వెన్నపూస చెన్న కిషోర్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, వీరారెడ్డి, పోల్ అంకి రెడ్డి, కొండా రెడ్డి, పెద్ది రామ సుబ్బారెడ్డి, లక్కిరెడ్డి రామ సుబ్బా రెడ్డి, మద్దూరు శంకర్ రెడ్డి మరియు వారి అనుచర వర్గం దాదాపు 50 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గ ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరినారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, వేమారెడ్డి, గురివి రెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ముని శేఖర్ రెడ్డి, వై. వి.సుబ్బారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మైదుకూరు మున్సిపాలిటీ 11 వ వార్డు కు చెందిన పొట్టిపాటి కమాల్దీన్, పెదబల్లె రవీంద్రనాథ్ రెడ్డి, పొట్టిపాటి నియాజ్, కటారి యోహాన్, పొట్టిపాటి నవీద్, కటారి వసంత్, గౌస్ పీర్, దౌల, పొట్టిపాటి అబ్దుల్ రసూల్, షరీఫ్, ఇమ్రాన్, అహ్మద్, ఉజేర్, జుబేర్, తయ్యబ్,షబ్బీర్ అహ్మద్, చాంద్ బాషా, అబ్బుల్, చిన్న వలి, రెహమాన్, ఫయాజ్, చంద్రలోకం, ఆరిఫ్, సతీష్, సురేష్, ఎల్.కిరణ్ కుమార్ రెడ్డి, సుబ్బయ్య, జి. వెంకట నారాయణ రెడ్డి, పెదబల్లె మల్లికార్జున రెడ్డి, పెదబల్లె భరత్ కుమార్ రెడ్డి, సాయి కుమార్ రెడ్డి, ఎల్. గంగిరెడ్డి, మోపూరి సుబ్బయ్య, కొర్రపాటి సుబ్బయ్య, కొర్రపాటి సత్య బాబు, బుస్సా బాబు, మోపూరి సామేలు తదితర 80 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గ ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరినారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, 11 వ వార్డు ఇన్చార్జిస్ సుబ్బా రాయుడు, నూర్, సూరి, గోపాల్, వర కుమార్, అన్వార్ పాల్గొన్నారు.

వైసీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్రమంతా మరోసారి వైఎస్ఆర్ సిపి ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన గాలివీడు లో వారిరువురు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వెయ్యాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ ,అభివృద్ధి ఫలాలు అందాయన్నారు.గాలివీడు మండల కేంద్రం లో రూ.7 కోట్లతో నాలుగు వరుసల రహదారిని సుందరంగా నిర్మించామన్నారు. రూ.50 లక్షల నిధులతో మెయిన్ రోడ్డు డ్రైనేజీ నిర్మాణం, రూ.15 లక్షల నిధులతో బటర్ ఫ్లై లైట్లును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రధాన వీధులన్నింటిలో సిసి రోడ్లు వేయడం, 40 ఏళ్లుగా పరిష్కారం కాని శెట్టివారి పల్లె పెండింగ్ రోడ్డును పూర్తి చేశామన్నారు. వెలిగల్లు నీటిని ప్రతి రోజూ అందేలా చర్యలు తీసు కున్నా మన్నారు. గ్రామం లో 4 జగనన్న కాలనీలు మంజూరు చేయించి 700 కు పైగా పక్కా గృహాలు మంజూరు చేయించిన ఘనత తమ ప్రభుత్వానిదే నన్నారు. అనంతరం పెద్దూరు వేంకటేశ్వర స్వామి స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈకార్యక్రమంలో వైస్సార్సీపీ నాయ కులు సుదీప్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు వేద మూర్తి రెడ్డి,మండల కన్వీనర్ మిట్టపల్లి యదు భూషన్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషన్ రెడ్డి,మండల మైనారిటీ నాయ కులు ఎస్. ఖాదర్ మోహిద్దీన్, పాల్గొన్నారు.

లోపట్నూతలలో టీడీపీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం లోపట్నూతల గ్రామంలో గురువారం టీడీపీ నాయ కులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బిటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి గ్రామంలో పర్యటించారు. తెలుగుదేశంపార్టీ అమలు చేయనున్న మేనిపెస్టో అంశాలను ఆమె ఇంటిం టికి వివరించారు. మే 13వ తేదన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవి, అలాగే కడప లోక్‌సభ అభ్యర్థి భూపేష్ రెడ్డిల సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓట్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో దేవిరెడ్డి సంజీవరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, పాల్గొన్నారు.

శ్రీరామ నవమి వేడుకల్లో అపశృతి

విశాలాంధ్ర- వేంపల్లె: పులివెందుల నియోజక వర్గం వేంపల్లి మండలం రామి రెడ్డి పల్లె గ్రామంలో పెంచిన శ్రీరామ నవమి వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. గ్రామం లో బుధ వారం రాత్రి శ్రీరామనవమి పురస్క రించుకొని గ్రామోత్సవం నిర్వహించారు. ఈ ఊరేగింపు బండిలో ఇనుప చువ్వలతో తయారుచేసిన హనుమంతుని ప్రతిమను ఏర్పాటు చేశారు. మెరవని సమయంలో ఓ వీధిలో విద్యుత్ తీగలు హనుమంతుడి ప్రతిమను తగులు కోవడంతో విద్యుత్ ప్రసారమైంది. దీంతో అక్కడే ఉన్న చంద్ర ఓబుళరెడ్డి అక్కడికక్కడే చనిపోగా మరో 10 మంది గాయపడ్డారు. చంద్రఓబుళరెడ్డి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలము కున్నాయి. ఇలాంటి వేడుకలల్లో ముందు జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ప్రాణనష్టం కలుగదని పలువురు వ్యాఖ్యానించారు.

ముక్కా వరలక్ష్మి ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం చిట్వేల్ మండలంలోని తుమ్మకొండ గ్రామపంచాయతీలోని కెవిఆర్ పురం గ్రామంలో గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రథ సారథి డైనమిక్ లీడర్ సౌమ్యుడు వివాద రహితుడు ముక్కారూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి తన మహిళా అనుచర వర్గంతో కలసి ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఉమ్మడి అభ్యర్థులు జనసేనపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రగతికి బాటలు వేయాలని కోరారు.పొన్నాటి వాసుదేవరెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, మహిళలు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆ మూడు పార్టీలు రాష్ట్రానికి ప్రమాదం

ఇండియా కూటమి అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి గెలిపించండి: సీపీఐ



విశాలాంధ్ర -మదనపల్లి : మదనపల్లి ఇండి యా కూటమి (కాంగ్రెస్ పార్టీ)అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి గెలిపించా లని సిపిఐ ఆధ్వర్యంలో నేడు మదనపల్లి మునిసిపల్ రెండవ వార్డులో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె మురళి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వైసిపి టిడిపి జనసేన పార్టీలు ప్రమాద మని, ఈ మూడు పార్టీలు అధికారం కోసం బిజెపి తో ప్రత్యక్షంగా టిడిపి జనసేన,పరోక్షంగా వైసిపి ఉన్నా దని అన్నారు. వీరికి కేవలం అధికారదాహమే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు కాని, ప్రజల ప్రయోజనాలు కాని పట్టవని, రాష్ట్రాన్ని నిలువున ముంచేసిన బిజెపితో జతకట్టాయని అన్నారు. వైసిపి మదనపల్లి నియోజకవర్గంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ మదనపల్లికి చేసింది శూన్యం అన్నారు. జిల్లా ఇవ్వలేదని, రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చారు, హంద్రీ నీవా పనులు ఏమా త్రం చేయలేదని, చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ఒక్క పార మట్టి వేసిన పాపాన పోలేద న్నారు. తాగునీరు లేదని ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న, సమ్మర్ స్టోరేజ్ మరవలు కట్టలేని దుస్థితిలో వైసిపి పార్టీ ఉందని అన్నారు. రాష్ట్రం అభివృధి జరగాలి అన్నా, ప్రత్యేక హోదా రావాలన్న, మదనపల్లి నియోజక వర్గం అభివృధి జరగాలన్న ఇండియా కూటమి అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి గారిని గెలిపించు కోవాలని,ఇండియా కూటమి తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవ్గ నాయకులు మాధవ్,రెడ్డి, మౌళాలి బాషా, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ పరిశీలన

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాకు నియమించిన వ్యయ పరిశీలకులు గురువారం కలెక్టరేట్‌లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కు సంబం ధించి పర్యవేక్షణ నిమిత్తం బుధవారం సాయం త్రం జిల్లా కు చేరుకున్న వ్యయ పరిశీలకులు రమేష్ భారతి కే.ఎస్, సత్యేంద్ర సింగ్ మెహరా, రాజేష్ కుమార్ మీనాలు గురు వారం ఉదయం కలెక్టరేట్‌లోని తన ఛాంబ ర్ లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ను పరిశీలిం చారు. కంట్రోల్ రూమ్‌లోని అన్ని విభాగాల ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ ఇంచార్జి, కడప నగర కమీషనర్ జి.ఎస్. ఎస్. ప్రవీణ్ చంద్ ఎంసీసీ, ఎంసీఎంసి, ఎలెక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సెల్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సెల్, సీజర్స్, సువిధ, గ్రీవిన్స్ రిడ్రెసల్ సెల్ మొదలైన విభాగాల సిబ్బంది నిర్వర్తిస్తున్న విధులను గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. కంట్రోల్ రూమ్ సేవలపై ఎన్నికల వ్యయ పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు, కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో ప్రతిఇంటికీ చేరువైన సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - బద్వేలు : ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి అం దించిన సంక్షే మ పథకాల తో క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబానికి చేరువ య్యారని బద్వేలు యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి అన్నారు. గోపవరం మండలం ఎస్ రామాపురం గ్రామాల లో గడపగడపకు ఎన్నికల ప్రచా రాన్ని చేపట్టారు. యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి గారు నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి కలసి చేపట్టిన ప్రచారానికి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. గ్రామాల్లో ప్రజలు పూలమాలలు వేసి సత్కరించి, డప్పులు వాయిస్తూ స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడా రు. ప్రభుత్వం చేసిన మేలును వారికి వివరించారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఇలానే సంక్షేమ పథకాలు రావాలంటే "ఫ్యాన్" గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థురాలు సుధ మ్మ ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జు రెడ్డి,సర్పంచ్ రాధాకృష్ణ, గాజులపల్లి హరికృష్ణ, రెడ్డి హరికృష్ణ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సిద్దు వెంకటసుబ్బారెడ్డి, జిల్లా విభజన విభాగ అధ్యక్షులు నాగిరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి పార్టీ నాయకులు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : గ్యాస్ గోడౌను వద్ద తీసుకో వాల్సిన జాగ్రత్త లు గురించి లక్కిరెడ్డిపల్లె ఫైర్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి గ్యాస్ ఏజెంట్లకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గ్యాస్ గోడౌన్ వద్ద చుట్టూ శుభ్రంగా ఉంచు కోవాలని గ్యాస్ సిలిండర్లు అన్లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా దించాలని ఎక్కడైనా గ్యాస్ సిలిండర్ లీక్ కాకూడదన్నా రు. ఒకవేళ లీక్ అయితే మంటలు వ్యాపించే అవకాశం ఉందని దీనిపైన ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని అన్లోడ్ చేసు కోవాలన్నారు. అంతేకాకుండా గ్యాస్ గోడౌన్ చుట్టూ అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని రాయచోటి నియోజక వర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం మండలంలోని బోరెడ్డి గారి పల్లి పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో అరాచక పాలన తప్ప అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేశా రని తెలిపారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. రాయచోటి నియోజక వర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆపద్దాలతోని ఐదు సంవత్సరాలు గడిపారని ధ్వజ మెత్తారు. ఏ గ్రామానికి వెళ్లిన మంచినీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు.శ్రీకాంత్ రెడ్డి తన సొంత ఆస్తులను కూడబెట్టుకున్నారే గాని ప్రజా సమస్యలను పరిరక్షించడానికి ఎలాంటి శ్రద్ధ చూపలేదని విమర్శించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో నెలకొన్న వివిధ రకాల సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో బో రెడ్డి గారి పల్లి కి చెందిన మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ తో పాటు మరికొన్ని కుటుంబాలు వైసీపీలో నుంచి టిడిపిలోకి చేరాయి. ప్రజలు స్వచ్ఛందంగా టిడిపిలోకి చేరుతున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

కూటమితోనే సుపరిపాలన

17, 18 వార్డులలో ఎన్నికల ప్రచారం- భూపేష్, ఆదికి అండగా నిలవాలని అరుణమ్మ వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో కూటమి పార్టీలు విజయం సాధించడం ద్వారా రాష్ట్ర ప్రజల కు సుపరిపాలన సాధ్యమవు తుందని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి సతీమణి చదిపిరాళ్ల అరుణమ్మ పేర్కొన్నారు. గురువారం ఆమె తోడు కోడళ్లు, కూటమి శ్రేణులతో కలిసి ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని 17, 18 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలతో చేకూరు ప్రయోజనాలను వివరించడంతో పాటు కడప పార్లమెంటు కూటమి అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డిల విజయానికి ప్రతి ఒక్కరు తమ వంతు సాయం అందించాలని అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 18ఏళ్ళు పైబడిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల రూ. 1500లు చొప్పున ఏడాదికి రూ. 18వేలు, తల్లికి వందనం ద్వారా పాఠశాలలకు వెళ్లే విద్యార్థికి ఏడాదికి రూ. 15వేలు కుటుంబంలో ఎంత మంది పిల్లలు బడికి వెళితే ఒక్కొక్కరికి రూ. 15వేలు చొప్పున తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. మహిళల కోసం అనేక పథకాలు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కూటమి మేని ఫెస్టోలో పొందుపరిచారని ఆమె గుర్తుచేశారు. నియో జకవర్గంలో కూటమి అభ్య ర్థుల విజయంతో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన సాధ్యమవుతుం దన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ద్వారా పేద బడుగు బలహీనవర్గాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వీరికి ఆయా ప్రాంత మహిళలు సాదర స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత ముద్దనూరు రోడ్డులోని ఐసీఎల్ సమీపంలో గల శ్రీసుంకులమ్మ తల్లికి అరుణమ్మ బృందం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,బీజేపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజ్ వాది పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు అసెంబ్లీ నియో జక వర్గం సమాజ్‌వాది పార్టీకి చెందిన అభ్యర్థి కడితంటి పెద్దన్న బుధవారం నామినేషన్ వేసినట్లు రిటర్నింగ్ అధికారి కె.కౌసరభాను నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

బడుగు, బలహీన వర్గాలను అధికారంలో భాగస్వాములను చెయ్యడమే లక్ష్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బడుగుబలహీన వర్గాలను అధికారం లో భాగస్వాములను చేయడమే లక్ష్యం గా తమ పార్టీ ఆవిర్భవించిందని రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు తెలిపా రు. గురువారం కడప నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ తమ పార్టీని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మనవడు బీమారావు యశ్వంత్ అంబేద్కర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో దళిత వర్గాలను చైతన్యవంతులను చేస్తూ అధికార పార్టీ అరాచకాలను ప్రజలను తెలియజేస్తూ తమ పర్యటన కొనసాగుతోం దన్నారు. అందులో భాగంగా కడపకు రావడం జరిగిం దన్నారు. అనంతబాబు ఎమ్మెల్సీగా గౌరవ ప్రదమైన పదవి లో ఉంటూ తన డ్రైవర్‌ను చంపి శవాన్ని తగలబెట్టు కోవాలని సూచించగా, అటువంటి వ్యక్తికి తగిన గౌరవం ఇచ్చి ఆయన భార్యకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం దారుణ మన్నారు. అలాగే దళితులను అవమాన పరిచిన తోట త్రిమూర్తులకు అందలం ఎక్కించడం, 2019లో కోడికత్తి సంఘటన, ప్రస్తుతం గలకరాయి ఘటనతో దళితుల జీవితాలతో ఆడుకోవడం వారికే చెల్లిందన్నా రు. ఎస్సీ ఎస్టీ బీసీ సబ్‌ప్లాన్ నిధులు ఇష్టాను సారం గా వాడుకుని దళిత బిడ్డలను చంపిన వారికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగడం తగదన్నారు. దళితులను ఇబ్బందులకు గురి చేసిన వారికి ఈ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చి గెలిపించాలని కోర డం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నిం చారు. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అందలం ఎక్కించింది ఎస్సీలేనని, ప్రస్తుతం పాతాళంలోకి తొక్కించేది కూడా ఎస్సీలేనని గుర్తిం చుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లు భాగస్వాములను చేయడం కోసం ఏడు పార్టీలు కలిసి యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పాటుకావడం జరిగిందన్నారు. సామాన్యులను చట్టసభలకు పంపడమే లక్ష్యంగా ఏపీ యునై టెడ్ ఫ్రంట్‌ను బలపరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో కడప జిల్లా అధ్యక్షులు కొడికూతల శరత్ బాబు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు రామలింగంలు పాల్గొన్నారు.

వన్యప్రాణిని కాపాడిన ఫారెస్ట్ సిబ్బంది

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మం డలం జంగాలపల్లె గ్రామంలో వన్యప్రాణి (కొండ గొర్రె) గ్రామంలోకి రావడంతో గ్రామస్తులు ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన కడప జిల్లా డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ సందీప్ రెడ్డి ఆదేశాల ప్రకారము, ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి సూచనల మేరకు ఆ ప్రాంతానికి చేరుకొని వన్యప్రాణిని సురక్షితంగా అటవీ ప్రాంతం లోకి తరలించారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి మాట్లాడుతూ గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు ఆ ప్రాంతానికి వెళ్లి చూడగా గ్రామానికి దగ్గరగా అటవీ ప్రాంతం ఉండడంతో గ్రామంలోకి వన్నె ప్రాణి వచ్చిందని గ్రామ సమీపాన ఉన్న బావిలో వన్యప్రాణి పడిపోయిందని గ్రామ స్తుల సమాచారం వరకు మా సిబ్బంది వెళ్లి, వన్యప్రాణిని అటవీ ప్రాంతంలో వదిలేశా మని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి తెలియజేశారు. గ్రామంలోకి పుణ్యప్రాణులు వస్తే మాకు సమాచారం అందించాలని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ఓబులేసు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

వరదకు మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సోముల వారి పల్లె పంచాయతీ ఈశ్వర్ రెడ్డి నగర్ 11,12,13 వార్డులలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డికి మద్దతుగా మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లేసి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా దేవగుడి భూపేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలకు ప్రజలకు వివరిం చారు. సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తా మని అన్నారు. శాంతియుత ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితోనే సాధ్యం అన్నారు. చంద్రబాబు ముఖ్యమం త్రి అయితే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, వైయస్ మహమ్మద్ గౌస్, బీసీ నాయకులు నల్లబోతుల నాగరాజు, పుల్లయ్య, పల్లేటి రాముడు, సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, షరీఫ్ కవి, సుధాకర్, బాలాజి, చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

రాచమల్లు కిరణ్‌కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజకవర్గం కొత్తపల్ల గ్రామపంచాయతీలో వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్ధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి, ఎంపీ అభ్యర్ధి వైయస్ అవినాష్ రెడ్డికు మద్దతుగా ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని గోపవరం గ్రామ పంచాయతీలో వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి భార్య రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదిన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా రాచమల్లు ప్రసాద్‌రెడ్డిను, ఎంపీగా అవినాష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. తమ ప్రభుత్వంలో ప్రతి గడపను తొక్కి జగనన్న అందించిన సంక్షేమ పధఖాలను వివరిస్తూ ప్రొద్దుటూరులో చేసిన అభివృద్ధిని అదేవిధంగా వ్యక్తిగతంగా సహాయపడిన విధానాన్ని వివరించారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి గెలిపించాలని కోరారు.

రాష్ట్రంలో అరాచక పాలనను తరిమికొట్టండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో అరాచకపాలనను తరిమి కొట్టి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్ధులను గెలిపించాలని వరదరాజుల రెడ్డి కుటుంబ సభ్యులు మెట్టుపల్లె అనురాధ, అరుణా, నంద్యాల మీనా తదితరులు పేర్కొన్నారు. గురువారం వారు మున్సిపల్ పరిధిలో 6వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శాంతియుత ప్రొద్దుటూరు వరదరాజుల రెడ్డితోనే సాధ్యం అని, వరదరాజుల రెడ్డిని ఎమ్మెల్యేగా, ఎంపీ అభ్యర్ధిగా భూపేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళల కోసం టీడీపీ అధినేత చంద్రబాబు అనేక రకాల సంక్షేమ పధకాలు ప్రకటించారని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అమలుచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎర్రన్న, భాగ్యమ్మ, మహిళా నాయకురాలు లక్ష్మినారాయణమ్మ, లక్ష్మి శైలజ, బిజెపి నాయకులురాలు శివకళ్యాణి, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ తాటి శ్రీనివాస్ యాదవ్, వీరి సతీమణి తాటి రామ తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

చందాలు ఎవరిని అడగలేదు

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణం లో చందాలు ఎవ్వరిని అడగలేదు అని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి చేసిన వాఖ్యలపై టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి నంద్యాల వరదరాజుల రెడ్డి స్పందించారు. గురువారం తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా దగ్గర డబ్బులేదని ప్రజలకు తెలుసు అని అయినా వాళ్లే తనను గెలిపిస్తారన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు తాను చందాలు అడిగానని అనడం దుర్మార్గం అని, తన జీవితం తెరచిన పుస్తకం లాంటిదని పేర్కొన్నారు. ఏ వర్తకుడిని తాను డబ్బులు డిమాండ్ చేవానో రుజువు చేయగలిగితే ఈ ఎన్నికలలో నామినేషన్ దాఖలు చేయనని సవాల్ విసిరారు. నియోజకవర్గ ప్రజలు తన పాలనను కోరుకంటున్నారని అందువల్లే ఐవీఆర్ఎస్ ద్వారా 74శాతం మంది ప్రజలు తనకు మద్దతు తెలిపిన కారణంగా టీడీపీ అధిష్టాణం తనకు టికెట్ ఖరారు చేసిందని తెలిపారు. ఎమ్మెల్యే లాంటి దుర్మార్గమైన చర్యలు తాను చేయను అని, రాచమల్లు తనకు ఓటు వేయమని అడగలేక జగన్‌కు ఓటేయమని అడుగుతున్నారని అన్నారు. దాదాపు 40సంవత్స రాలుగా రాజకీయ జీవితం ఇచ్చింది ప్రొద్దుటూరు ప్రజలు అని, ప్రజల కోరికమీదే తనకు ఎమ్మెల్యే టికెట్ వచ్చిందని తెలిపారు. ఎమ్మెల్యే దుర్మార్గపు చర్యల వల్ల ప్రొద్దుటూరు ప్రజలు తనను కోరకున్నారు అని, రాష్ట్రంలో దళితులను మోసం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు.

వేణుగానాలంకారంలో..

శ్రీ రాముని చిద్విలాసం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా రెండో రోజు గురువారం ఉదయం వేణుగానా లంకారంలో స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజ నలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా, మంగళ వాయి ద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగిం ది. భక్తులు అడుగడుగునా కర్పూ రహారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉద యం 11 గంటలకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించనున్నారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంత ˇయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై వెంటనే తెలపండి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్లను మభ్యపెట్టే చర్యలతో పాటు ఎన్నికల కమీషన్ నిబంధనలను ఉల్లంఘించే అంశాలపై.. వెంటనే తమదృష్టికి తీసుకురావాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ భారతి కే.ఎస్, సత్యేంద్ర సింగ్ మెహరా, రాజేష్ కుమార్ మీనాలు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే చర్యలపై సమాచారం అందినా, నగదు, బంగారం, మద్యం తదితర ఓటర్లను మభ్యపెట్టే వస్తువుల పంపిణీ జరిగినా, అక్రమంగా రవాణా జరిగినా, మరేయితర ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరిగినా వెంటనే క్రింద పేర్కొన్న తమ సెల్ నెంబర్లకు కాల్ చేసి గానీ, వాట్సాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేయవచ్చని వారు ఆ ప్రకటనలో తెలిపారు. సమాచారం అందించవలసిన అధికారుల **ఫోన్ నెంబర్లు:** కడప పార్లమెంటరీ నియోజకవర్గానికి రమేష్ భారతి కే.ఎస్ (సెల్ : 8712644921), 124- బద్వేల్, 126-కడప 129-పులివెందుల,130- కమలా పురం నియోజకవర్గాలకు చెందిన సత్యేంద్ర సింగ్ మెహరా (సెల్ : 8712644922), 131- జమ్మలమడుగు, 132- ప్రొద్దుటూరు 133 మైదుకూరు నియోజకవర్గాలకు చెందిన రాజేష్ కుమార్ మీనా (సెల్ : 8712644923).

ఐదవరోజుకు చేరిన

అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అగ్నిమాపక వారోత్సవాల సంధర్భముగా ఐదవ రోజు గురువారం పోరుమామిళ్ల కేంద్రాధికారి యస్. నజీర్ అహ్మద్ వారి ఆద్వర్యంలో సిబ్బంది వాహనంతో బయలుదేరి పోరుమామిళ్ళ పట్టణంలోని ఓ.యల్.ఎఫ్ హాస్పటల్ నందు అగ్ని ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. కేంద్రాధికారి వారు సిబ్బంది కలిసి హాస్పటల్ యాజమాన్యంకు, డాక్టర్‌లకుచ హాస్పటల్ సిబ్బందికి అగ్ని ప్రమాద నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. హాస్పటల్ నందు అగ్నిప్రమాదము సంభవించినపుడు అందులో చిక్కుకొన్న పేషెంట్లకు ఎల రెస్క్యూ చేయాలో రెస్క్యూ మేథడ్ ద్వారా సిబ్బందితో అవగాహన కల్పించారు. పై అంతస్తుల భవనం నుండి రెస్క్యూ మేథడ్ ద్వారా పేషెంట్లను తీసుకొని వచ్చు పద్దతులను డెమో ద్వారా ప్రయోగాత్మకంగా చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓ.యల్ఎఫ్ హాస్పటల్ డా.లిల్లీ పుష్ప, హాస్పటల్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షమ్మా సుల్తానా మృతికి వైవియు సంతాపం

విశాలాంధ్ర-కడప వైవీయూ : కన్నవారి హృదయాల్లో భారాన్ని నింపి వారి ఆశలను అడియాసలు చేసి అర్ధాంతరంగా తనువు చాలించే చర్యలు జీవితంలో ఎవ్వరు చేయకూడదని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ విద్యార్థులకు ఉద్బోధించారు. యోగివేమన విశ్వవిద్యాలయం బయో టెక్నాలజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎస్. షమ్మా సుల్తానా ఆకస్మిక మృతి పట్ల సంతాప కార్యక్రమాన్ని గురువారం విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ,కులసచివుల సచివులు ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్.రఘునాథ రెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు, బోధ నేతల సిబ్బంది విద్యార్థిని షమ్మా సుల్తానా చిత్రపటం వద్ద పుష్పాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ సమస్యలకు చావే పరిష్కారం అయితే ఈ భూమిపై ఒక్కరు కూడా మిగిలేవారు కాదన్నారు. ఎన్నో ఆశలతో, బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తపిస్తారని అలాంటి వారిని జీవితాంతం శోకానికి గురి చేయడం పెద్దతప్పిదమన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులు రేపు సమాజం లోకి వెళ్లి దిశా నిర్దేశం చేసే స్థాయి కలిగి ఉండాలే కానీ జీవితాన్ని అర్ధాంతరంగా ముగించుకుండేలా ఉండకూడదు అన్నారు. ఏ సమస్య ఉన్నా అధ్యాపకులకు, అధికారులకు తోటి మిత్రులకు, తల్లిదండ్రులకు ఎవరో ఒకరికి తెలియజేస్తే పరిష్కారంలో భాగస్వామ్యం వహిస్తారన్నారు. తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చే ఇలాంటి తప్పిదం ఎవ్వరు చేయకూడదని , జీవితాన్ని చాలెంజిగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు.

కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జీవితం చాలా విలువైందని, ధైర్యంగా జీవించడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రధానాచార్యుల ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు గల విద్యార్థిని అర్ధాంతరంగా తను చాలించడం విశ్వవిద్యాలయంలో ప్రతి ఒక్కరి మనసును కలిసి వేసిందన్నారు. ఇలాంటి బాధాకర సంఘటన పునరావృతం కాకూడదని , ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఆలోచించాలని కోరారు. మీ పైనే ఆశలు ఉంచుకొని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న తల్లిదండ్రులను జ్ఞప్తికి తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం షమ్మా సుల్తానా ఆత్మ శాంతి కోసం విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు, బోధ నేతల సిబ్బంది మౌనం పాటించారు. సంతాప సూచకంగా తరగతులను రద్దు చేశారు.

కబ్జా కోరులను తరిమికొడదాం : షాజహాన్ భాష

విశాలాంధ్ర-రామసముద్రం :కబ్జా కోరులను తరిమికొడదామని ఎన్ డి ఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాష ప్రజలకు పిలుపునిచ్చారు బుధవారం మండలంలోని చెంబ కూరు గ్రామంలో కాపల్లి చంబకూరు నారిగానపల్లి కమ్మవారి పల్లి ఎలకపల్లి ఆర్ నడుంపల్లి గ్రామంలోని యువత టేకుపల్లి రామ్మూర్తి రంగాని వెంకటేష్ వికాస్ కమ్మ వారిపల్లిరెడ్డప్ప నాయుడు ఇలియాజ్ భాషా పూలకుంటపల్లి నాగరాజా ఉప్పర విజయ కుమార్ కైకాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో షాజహాన్ భాష మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ లకు మూడు రోడ్ల కూడలి%% నుండి ఘన స్వాగతం పలికారు పూలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష మాట్లాడుతూ ఇప్పటివరకు మదనపల్లిలో 2000 కోట్లు వైకాపా నాయ కులు భూములు కబ్జా చేస్తారని ఆరోపించారు. తిరిగి అధికారం కట్టబెడితే ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోతుందని ప్రజలు స్వేచ్ఛాయుతంగా జీవించాలంటే వైసిపి ప్రభుత్వాన్ని పార్టీని బహిష్కరించాలని కోరారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ప్రజలు ఎంతో అద్భుతంగా జీవనం కొనసాగిస్తారని పేర్కొన్నారు 6 గ్యారెంటీలతో పేద పేద ప్రజలకు అండగా ఉండాలని సంకల్పంతో చంద్రబాబు సంకల్పించారని చెప్పారు అన్యా యాలు అక్రమాలను ఎదురించి ప్రజలు ఎన్డీఏ కూటమికి మద్దతు పలికి అధికారం కట్ట పెట్టాలని చెప్పారు సంక్షేమం అభివృద్ధి రెండు జరగాలంటే ఎన్డీఏ కూటమి అధికారం లోకి రావాల్సిన అవసరం ఉందని నొక్కి వక్కాణించారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ ప్రదీప్ రెడ్డి టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాదెల విద్యా సాగర్ సర్పంచ్ ఇంజమ్ వెంకటరమణ మాజీ సర్పంచులు తిప్పన్న కృష్ణమూర్తి చలపతి నాయుడు కృష్ణంరాజు యాదవ్ శివశంకర్ రమేష్ రెడ్డి జావీద్ బిజెపి మండల అధ్యక్షుడు ఆనంద్ కృష్ణమూర్తి జనసేన నాయకులు జంగాల శివరాం చంద్ర విశ్వనాథ్ సనావుల్లా తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలలో జాతీయస్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్

విశాలాంధ్ర-మదనపల్లి :అంగళ్ళు సమీపంలో మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లో ఈ నెల 25, 26వ తేదీలలో జాతీయ స్థాయిలో టెక్నో - కల్చ రల్ స్పోర్ట్స్ ఫెస్ట్ అశ్వ 2×24 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఈ కార్యాక్రమంలో భాగంగా గురువారం ఆటల పోటీలను ప్రారంభించారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో భాగంగా క్రికెట్, వాలీబాల్, కబ్బడి, ఇతర పోటీలను ప్రారంభిస్తున్నట్లు ఆయన అన్నారు. ఎంతో మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి రావడం ఎంతో ఆనందంగా ఉన్నదని అన్నారు.

మూకుమ్మడి రాజీనామాలు సమర్పించిన వాలంటీర్లు

విశాలాంధ్ర -గుర్రంకొండ : మండలంలోని నడిమి కండ్రిక ,చర్లపల్లి ,సరుమడుగు రామాపురం, గ్రామాల వాలంటీర్లు గురువారం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని స్వచ్ఛందంగా తమ రాజీనామాను ఎంపీడీవోకు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ హన్ రెడ్డి సంక్షేమ పథకాల అభివృద్ధి కోసం వాలంటీర్ల వ్యవస్థను తెచ్చారని. వాలంటీర్ల పై టిడిపి నాయకులు ఎన్నికల కమిషన్ కు చేసిన ఫిర్యాదు సూచనీయమని ప్రజల కోసం నిత్యం పనిచేస్తున్న వాలెంటీర్లను. విధులు నిర్వహించ కూడదని ఆక్షేపణ చేయడం దారుణం అన్నారు. జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర ఆర్ బి క చైర్మన్ జయచంద్రారెడ్డి, మండల కన్వీనర్ ముక్తియర్ నేను అలీఖాన్ మండల ప్రత్యేక ఆహానిధులు ఎల్వి రమణ వైఎస్ఆర్సిపి నాయకులు సుధీర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రవి నాయక్ రెడ్డమ్మ కొండ చైర్మన్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అశేష జనం..టిడిపి గెలుపు తథ్యం..ర్యాలీలో నల్లారి సోదరులు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుండి తిరుపతి రోడ్డులోని కోటపల్లి మార్గంలో స్వామి వివేకానంద సర్కిల్ వద్ద నుండి భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గం లోని ఆరు మండలాలకు సంబంధించిన టీడీపీ క్రియాశీలక సభ్యులు, శ్రేణులు, నేతలు,నాయకులు, కార్యకర్తలు టిడిపి అభిమానులు,నల్లారి అభిమానులు కనివిని ఎరుగని రీతిలో అతి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీలో పీలేరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, రాజంపేట పార్ల మెంట్ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి లను అట్టడు గునా పూల వర్షాలు కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అశేష జనసంద్రన్ని చూస్తుంటే టిడిపి గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ పత్రాన్ని దాఖలు చేసాము, ఒక్కసారి అవకాశం ఇవ్వండి, సంక్షేమంతో పాటు,అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. సంక్షేమం,సూపర్ సిక్స్ పథకాలు కొనసాగాలన్న, రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అంతేకాకుండా కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడాలంటే ఇదే ఉత్సాహంతో ప్రతి ఒక్కరు ఇంటింటికి తిరిగి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి తెలియజేయాలని కోరారు.అవ్వ, తాతలకు 4000 పెన్షన్లు తోపాటు ఏప్రిల్,మే,జూన్ నెల తో కలిపి 7000 ఇస్తామని ప్రతి ఒక్కర్ని చైతన్యపరిచి పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే గా,రాజంపేట పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని ఎంపీ గా అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన తెలిపారు. ఇదే అభిమానం ఇదే ఉత్సాహంతో తాము గెలిచామని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరలోనే దగ్గరపడ్డాయని రానున్నది తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వమేనని ఆయన ఉద్ఘాటించారు. నాలుగు రోడ్ల కూడలి నుంచి పురవీధు లలో భారీ ర్యాలీని నిర్వహించారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా కనివిని ఎరుగుని రీతిలో పీలేరు పసుపు మయం అయ్యింది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్

విశాలాంధ్ర-పీలేరు : రోగి మన గౌరవ అతిథి అని వారిని ప్రేమతో చూడటం,మంచిగా మాట్లాడటం మన విధి, అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య వైద్య సిబ్బందికి సూచన సలహాలిచ్చారు.గురువారం రేగళ్ళు మరియుతలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచన సలహాలు ఇచ్చారు.ప్రస్తుత ఆరోగ్య సేవల్లో మార్పుచేసుకుంటున్న ఆధునిక విధానాలకు అనుగుణంగా ఆన్ లైన్ సేవలను మనం బాగా అలవర్చుకోవాలి.ఆరోగ్య కేంద్రాల వివిధ విభాగాల్లో నిర్వహించే,రికార్డు మరియు రిపోర్ట్స్ లను ఆయన పరిశీలించిపి హెచ్ సి, పరిధి లో ప్రతి స్థాయి అధికారికి నిర్దేశించిన వ్యక్తిగత లక్ష్యాలను గడువులోగా ప్రగతి సాధించాలని, ఈ దిశగా పి హెచ్ సీ కి మంచి పేరు వస్తుందని ,అధిక పగటి ఉష్ణోగ్రతలు దృశ్య అవగాహన కార్యక్రమాలు అందరికి కల్పించి, వడదెబ్బ నుండి తనను తాను ఎలా కాపడుకోవాలో ప్రజలకు ప్రథమ చికిత్స గూర్చి తెలపాలని,గ్రామంలో ఏ యన్ యం లు,ఆశా కార్యకర్తలు అందరికి అందుబాటులో వుండి ఆరోగ్య సమస్యలపై తక్షణమే స్పందించాలని,మొదలగు సూచనలు డాక్టర్స్ కి,క్షేత్రస్థాయి సిబ్బందికి, డి యం %ఓ% హెచ్ ఓ డాక్టర్ కొండయ్య తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ రమేష్ రెడ్డి,డాక్టర్ చంద్రశేఖర్ నాయక్,పర్యవేక్షకులు విజయలక్ష్మి, చిన్నప్ప,కృష్ణయ్య, పాల్గొన్నారు..

అట్టహాసంగా టిడిపి అభ్యర్థిగా నల్లారి కిషోర్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-పీలేరు: గురువారం అట్టహాసంగా పీలేరు నియో జకవర్గ టిడిపి అభ్యర్థిగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి దాఖలు చేశారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రత్యేకంగా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కౌంటర్లో నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నల్లారి కిషోర్ నామినేషన్ దాఖలు చేశారు.

ఆలయంలో పూజ చేశారని దాడి.. పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-రామసముద్రం :ఆలయంలో పూజ చేయడంతో దాడి చేశారంటూ బుధవారం మండలంలోని ఆర్ నడుంపల్లి పంచా యతీ బల్లసముద్రం గ్రామానికి చెందిన మనోహర్ పోలీసులు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవని పురస్కరించుకుని గ్రామంలో ఉన్న వాలేశ్వర స్వామి కి పూజ చేస్తుండగా తమ గ్రామానికి చెందిన కుమార్ లోకనాథం కృష్ణప్ప ఎల్లప్ప వలప్ప నారాయణ శివశంకర్ తనపై దాడి చేశారన్నారు. తనతో పాటు గ్రామానికి చెందిన సుమిత్రమ్మ పైన దాడి చేసినట్లు చెప్పారు మనోహర్‌కు మద్దతుగా గ్రామంలోని గంగిరెడ్డి వెంకటప్ప గంగప్ప మల్లికార్జున సుబ్రహ్మణ్యం కృష్ణప్ప రఘు శంకరప్ప శివప్ప నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

హంస వాహనంపై శ్రీసీతారామలక్ష్మణుల అభయం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం రాత్రి 7 గంటల నుండి హంస వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు అభయ మిచ్చారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆత్మానాత్మ వివేకం కలవానికి భగవదనుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది. హంస వాహనంలోని పరమార్థం ఇదే. హంసలో పాలను, నీళ్లను వేరుచేసే సామర్థ్యం ఉంది. భక్తులలో అహంభావం తొలగించి 'దాసోహం' అనే భావం కలిగించడానికే పరమహంస రూపానికి ప్రతీక అయిన హంసవాహనాన్ని స్వామివారు అధిరోహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓలు నటేష్ బాబు, ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ లో మెరిసిన మరో ఆణిముత్యం

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మండలం మునక్కాయలపల్లికి చెందిన నాగేంద్ర వర్మ, వెంకటసుబ్బమ్మ గార్ల ముద్దుల కుమారుడు కదుమూరి. హరిప్రసాద్ రాజు ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ లో 475 ర్యాంక్ సాధించి మరోసారి అన్నమయ్య జిల్లా రాజంపేట మండలాన్ని వార్తల్లో నిలబెట్టాడు. హరి ప్రసాద్ రాజు ఐఐటి ఖరగ్పూర్ లో ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని మైక్రోసాఫ్ట్ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ 2023 ఆల్ ఇండియా సర్వీసెస్ లో 475 ర్యాంకు సాధించి జిల్లా మండలం పేరు నిలబెట్టాడని పలువురు ప్రముఖులు అభినందనలతో ముంచెత్తారు. అంతేకాకుండా హరిప్రసాద్ రాజు తల్లి కడప జడ్పీ హైస్కూల్లో హిందీ టీచర్ గా విధులు నిర్వహిస్తుంది. తండ్రి విధి వక్రీకరించడంతో చిన్నతనంలోనే స్వర్గస్తులయ్యారు. తాతయ్య, మేనమామ మరి కొంతమంది బంధువులు గవర్నమెంట్ సర్వీసెస్ లో ఉండడం విశేషం. మండలంలోని ప్రముఖులు హరిప్రసాద్ రాజు సాధించిన విజయానికి ఆనందం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలుపుతున్నారు. 1992 సంవత్సరం నుండి ఉమ్మడి కడప జిల్లాలో అనేకమంది సివిల్ సర్వీసెస్ లో ర్యాంక్ సాధించడం గమనార్హం.

ప్రజలంతా సీఎం జగన్ వైపే

(మొదటి పేజీ తరువాయి) ఎస్ బి అమ్జాద్ భాష అన్నారు గురువారం నగరంలోని11 వ డివిజన్ భాస్కర్ వర్మ 12 వ డివిజన్ కార్పొరేటర్ సానపురెడ్డి శివకోటిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూర్య హాస్పిటల్ సమీపంలో ఉన్న మృత్యుంజయ కుంట మసీదు వద్ద నుంచి ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద మధ్య తరగతి కుటుంబాలకు మేలు జరిగే విధంగా సంక్షేమం అందిస్తూ వారి కుటుంబానికి మేలు జరిగేలా సంక్షేమ ఫలాలు అందించి వారి అభివృద్ధికి వైసిపి పార్టీ తోడ్పడిందని అన్నారు అందుకే ప్రజలు ఎక్కడికి వెళ్ళినా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవర్ అల్తాఫ్ తౌహీద్ ఖాన్ కసిఆర్ కన్స్ట్రక్షన్ సుధాకర్ రెడ్డి త్యాగ రాజు ఈటె రామచంద్రయ్య మనోజ్ కుమార్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే వైసీపీ లక్ష్యం

అట్టహాసంగా ఆకేపాటి నామినేషన్ - భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర -రాజంపేట: పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే రానున్న ఎన్నికల్లో మరోసారి ప్రజలు వైయస్సార్సీపి ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి భారీగా తరలివచ్చిన వేలాదిమంది వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి అట్టహాసంగా నామినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముందుగా పట్టణ కేంద్రంలోని మన్నూరు సమీపంలో ఉన్నటువంటి ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసిన అనంతరం మన్నూరు నుండి కొత్త బస్టాండు, ఆర్ అండ్ బి బంగ్లా, అమ్మవారి శాల, ఆర్ఎస్ రోడ్డు మీదుగా భారీ జనసమూహంతో ర్యాలీ నిర్వహించారు. అడుగడుగునా పువ్వులు వెదజల్లుతూ బాణసంచా పేల్చుతూ, గుర్రపు స్వారీలతో ఉత్సాహంతో ఊరేగుతూ ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. పట్టణంలో వైఎస్ఆర్సిపి నాయకులు చేపట్టిన నామినేషన్ ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి మీ అందరి వాడిగా స్థానికంగా మీకు అన్నివేళలా అందుబాటులో ఉన్నటువంటి నన్ను ఆదరించి, ఆశీర్వదించి మే 13న జరిగే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలన్నారు. పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి మరోసారి అధికారంలోకి రావడానికి దోహదపడుతుందన్నారు. అనంతరం వైయస్ఆర్సీపీ అభ్యర్థిగా రెండు సెట్లు రిటర్నింగ్ అధికారి మోహన్ రావుకు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్ సురేష్ బాబు, నియోజకవర్గ నాయకులు ఆకే పాటీ అనిల్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ నాయకులు గంటా నరహరి, వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందరం వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యోగేశ్వర్ రెడ్డి, వైయస్ఆర్సీపీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పోలింగ్ పగడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి) నామినేషన్స్ ప్రక్రియ పూర్తిచేయడం జరిగిందన్నారు. ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని ప్రభుత్వ సెలవు దినాలలో నామినేషన్ స్వీకరించబడదన్నారు. నామినేషన్ల దాఖలు సమయంలో గరిష్టంగా 3 వాహనాలు అనుమతించబడతాయని, 5 మంది వ్యక్తులు (అభ్యర్థితో సహా) ఆర్ఓ ఆఫీస్‌లోకి అనుమతి ఇస్తామన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గం కోసం ఫారం-2ఏ, అసెంబ్లీ నియోజకవర్గం కోసం ఫారం-2బి సమర్పించాలన్నారు. జిల్లాలో ఓటర్ల సంఖ్య 14,21,196 మంది కాగ, 1609 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని నియోజకవర్గాల వారిగా కొన్ని మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు సంబంధించి మన జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఎర్రచందనం ను ఒక థీమ్ తీసుకొని మోడల్ పోలింగ్ కేంద్రాలను రూపొందించడం జరుగుతుందన్నారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉమెన్ ఓటర్లకు, విభిన్న ప్రతిభావంతులకు కొన్ని పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈవీఎం రాండమైజేషన్ పూర్తి చేసి నియోజకవర్గాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములకు పకడ్బందీగా పంపడం జరిగిందన్నారు. ఎన్నికల సిబ్బందికి ప్రస్తుతం రెండు విడతలుగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని మూడవ విడత మే మొదటి వారంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు జిల్లాకు ముగ్గురు ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు రావడం జరిగిందని ఎన్నికలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న వీరికి తెలియజేయవచ్చున్నారు. జిల్లాల మొత్తం 6 మంది అబ్జర్వర్లు అపాయింట్ కావడం జరుగుతుందని ఒకరు పోలీస్ అబ్జర్వర్, ఈయన పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జిగా ఉంటారన్నారు. 2 జనరల్ అబ్జర్వర్లు, ఉంటారని వీరిలో ఒకరు పార్లమెంట్ నియోజకవర్గానికి మరియు రాయచోటి, రాజంపేట, కోడూరు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఒక అబ్జర్వర్ ఉంటారన్నారు. ఇంకొక జనరల్ అబ్జర్వర్ మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె మూడు నియోజకవర్గాలకు అబ్జర్వర్ ఉంటారన్నారు. ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు 3 ఉంటారని ఇందులో పార్లమెంటుకు ఒకరు, కోడూరు రాజంపేట రాయచోటి నియోజకవర్గం ఒకరు, మదనపల్లె తంబళ్లపల్లె పీలేరు నియోజకవర్గం ఒకరు అబ్జర్వర్లు ఉంటారన్నారు. మన జిల్లాకు కేటాయించిన అబ్జర్వర్లు జిల్లాలో ఏమైనా జరిగేది స్వతహాగా చూసి ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ విధులలో భాగస్వాములుగా ఉన్న వారందరికీ పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని ఇందులో ముఖ్యమైన 33 డిపార్ట్మెంట్ లవారికి పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

..ఎవరూ మాట్లాడొద్దు

(మొదటి పేజీ తరువాయి) చేశారు. ఈ కేసు విచారణలో వుండగా పదే పదే విమర్శలు చేయడం సరికాదని కోరారు. పిటీషన్ ను పరిశీలించిన జడ్జి జి శ్రీ దేవి గురువారం ఇంజక్షన్ ఆర్డర్స్ జారీ చేశారు. పిటీషన్ తరపున వాద నలను న్యాయవాది నాగిరెడ్డి వినిపించారు.

షాజహాన్ బాష నామినేషన్ తరలిరండి

విశాలాంధ్ర -మదనపల్లి: టిడిపి మదనపల్లి నియోజకవర్గ అభ్యర్థి షాజహాన్ భాష శుక్రవారం నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా మదనపల్లి నియోజకవర్గం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఆశీర్వాదాన్ని అందజేయాలని ఖాదర్ ఖాన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల లో టిడిపి రాష్ట్రవ్యాప్తంగా విజయ దంక మోగించునున్నదని ప్రతి ఒక్కరూ తమ స్థాయి నుంచి పార్టీ కోసం కష్టపడి షాజహాన్ భాష అన్నగారికి గెలిపించుకోవాలని కోరారు. మదనపల్లి అభివృద్ధి కావాలంటే షాజహాన్ బాషా ఎమ్మెల్యే కావాలని. బడుగు బలహీన మైనార్టీ ఆశాజ్యోతి షాజహాన్ బాష అని తెలిపారు.

బీసీ, రైతుల వెన్నుపోటు సీఎం జగన్మోహన్ రెడ్డి



విశాలాంధ్ర -మదనపల్లి: నియోజకవర్గం లోని నిమ్మనపల్లి మండలం వెంగం వారి పల్లి పంచాయతీ బాలేపల్లి నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తున్న ఆర్జే వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి బీసీలకు చాలా అన్యాయం చేశాడని బీసీలకున్న 34 శాతం రిజర్వేషన్లను తగ్గించి అమలు చేస్తున్నాడని ఆత్మగౌరవం లేని బిసి మంత్రులు అతను దగ్గర పనిచేస్తున్నారని మాట తప్పను మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు రైతులకు నిరభ్యంతరంగా 11 గంటలు కరెంటు ఇస్తారని చెప్పాడని ఈరోజు కరెంటు ఇవ్వడంలో రైతులన ఘోరంగా మోసం చేస్తున్నాడని పగటిపూట కరెంటు ఇస్తానన్న ముఖ్యమంత్రి కరెంట్ ఇవ్వకుండా చేతులెత్తేసాడని ఇప్పుడు కేవలం పగటిపూట నాలుగున్నర గంటలు మాత్రమే ఇస్తున్నాడని మిగిలిన సమయం రాత్రుల్లో ఇస్తున్నారని అందువలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు మొత్తానికి 7 కరెంటు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని అందులో అనేక సార్లు అంతరాయాలయ కలుగుతున్నదని దీంతో మోటర్లు దెబ్బతింటున్నాయని చెప్పారు జగన్మోహన్ రెడ్డికి ఎన్నికలు వచ్చినప్పుడు ఏదో ఒక సెంటిమెంట్ గ్రామం మొదలు పెడతాడని గతంలో తన తండ్రిని చంపేశాడని సెంటిమెంట్తో ఎన్నికల ముందు వచ్చాడని తర్వాత కోడి కత్తి డ్రామా ఆడి ఎన్నికలకు వచ్చాడని ఇప్పుడు గులకరాయితో హత్యాయత్నం చేశారని నాటకాలు ఆడుతున్నాడని దీన్ని ప్రజలు ఎవరూ నమ్మడం లేదని కేవలం తెలుగుదేశం కార్యకర్తల మీద కేసులు బనాయించడానికి మాత్రమే ఈ నాటకాలు ఆడుతున్నారని సొంత బాబాయిని చంపేసిన వాళ్ళని వెనకేసుకొస్తున్నారని వారికి టికెట్లు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని సొంత చెల్లెలు వీధివాడ తిరిగి చెబుతున్నారని ఇంటిలోని ఆడపడుచులకు న్యాయం చేయలేని ముఖ్యమంత్రి ప్రజలకు ఏం మేలు చేస్తాడని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలలో మదనపల్లి శాసనసభ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న షాజహాన్ బాషా ని గెలిపించి తద్వారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయాలని అదేవిధంగా పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కి ఓటు వేసిగెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి పారిజాత మల్లికార్జున అధ్యక్షత వహించగా మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజన్న, మేస రామకృష్ణ , మల్లప్ప, లక్ష్మన్న, రమణ, రఫీ, విజయమ్మ సుధాకర్ జనసేన పార్టీ అధ్యక్షులు ప్రదీప్ అఫ్రోజ్ఖాన్ నారాయణ శంకర శివగంగ రెడ్డి శ్రీనివాసరెడ్డి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రఘురామిరెడ్డి నామినేషన్

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు మైదుకూరు ఎమ్మార్వో ఆఫీస్ కు చేరుకున్న రఘురామిరెడ్డి నామినేషన్ కార్యక్రమం లో పాల్గొన్న వైయస్ అవినాష్ రెడ్డి. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్. వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నాగిరెడ్డి ఎలాంటి హంగామాలు లేకుండా సాధారణంగా నామినేషన్ దాఖలు చేశారు. వీరితో పాటు మదీనా దస్తగిరి మాచనూరు చంద్ర వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు. నామినేషన్ వేసిన అనంతరం శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సీఎంగా 10 వ తారీకు జగన్ ప్రమాణ స్వీకారం చేస్తాడన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని కిషన్ రెడ్డి చెప్పారు. 2029 ఎన్నికల్లో బిజెపి వైసిపి పోటులో ఉంటాయి అన్ని పార్టీలు ఎన్డీఏ లో చేరుతాయి అన్నారు.

ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు: జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి ఆధ్వ ర్యంలో మైదు కూరు ముస్లిం

లతో కలిసి తన నివాసం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే రఘురామి రెడ్డి అఖండ మెజారిటీతో గెలవాలని, సీఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రత్యేక ప్రార్థనలు చేసిన జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ వైయస్సార్ జిల్లా మదీనా దస్తగిరి.మక్కా నుండి తెచ్చిన జంజం నీళ్లను ఎమ్మెల్యేకు ఇచ్చి జరగబోయే ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలవాలని ఆకాంక్షించిన వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మదీనా దస్తగిరి. ఆయనతోపాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తొలి విడత నామినేషన్ వేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : మే నెల 13న జరగ నున్న సార్వత్రి క

ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైల్వేకోడూరు వైసిపి అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులు గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి బి.లీలారాణి కి తొలి విడత ఒక సెట్టు నామినేషన్ దరఖాస్తును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియా సమావేశంలో మాట్లాడారు. మా విజయానికి ఎదురు లేదు. జగనన్న అభివృద్ధి పథకాలే మమ్ములను గెలిపిస్తాయన్నారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు ఆత్రుతతో ఎదురు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రము ఖ న్యాయవాది ఆర్ సి సురేష్ బాబు, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్, చెవ్వు శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి ఆదేశాలతో ఇద్దరు ఎస్ఐల ఆధ్వర్యంలో పేకాట స్థానాలపై మెరుపు దాడులు నిర్వహించారు. రాయచోటి నియోజకవర్గంలో గల సిబ్యాల గ్రామంలోని తొగటపల్లెలో వేరు వేరు ప్రదేశాలలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన పక్కా సమాచారం మేరకు ఎస్సై భక్తవత్సలం మరియు ఎం లోకేష్ లు తమ సిబ్బందితో కలిసి ఒకేసారి వేరు వేరు పేకాట స్థావరాలపై మెరుపు దాడులు నిర్వహిం చారు. ఈ దాడిలో ఎస్సై భక్తవత్సలం మరియు సిబ్బంది 6 మందిని అరెస్టు చేసి వారి వద్ద లభించిన 10,500 రూ నగదును సీజ్ చేశారు. అలాగే ఎస్సై ఎం.లోకేష్ మరియు సిబ్బంది 7 మందిని అరెస్టు చేసి వారి వద్ద లభించిన 10,200 రూ నగదును సీజ్ చేశారు. ఈ దాడిలో సిబ్బంది రామచంద్ర, జగన్, పెంచలయ్య, మహేంద్ర, నాగేశ్వర్ నాయక్ మరియు సురేంద్ర పాల్గొన్నారు. ఈ దాడిలో పాల్గొన్న ఎస్సై భక్తవత్సలం , ఎస్సై ఎం.లోకేష్ మరియు సిబ్బందిని సీఐ సుధాకర్ రెడ్డి అభినందించారు.

సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని పీసీసీ మీడియా చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి పేర్కొ న్నారు. పులివెందుల పట్టణంలో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వివేకా కుమార్తె సునీతారెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణం, బొగ్గుడుపల్లి, బసిరెడ్డిపల్లి, వేముల ఒడలం చింతజూటూరు, పెద్దజూటా రు, పెన్నపాడు, గొందిపల్లి, వేంపల్లె మండలం అలవల పాడు, అయ్యవారిపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రత్యేకహోదాపై తొలిసంతకం, పోలవరం, రాజధాని నిర్మాణ బాధ్యత, అలాగే ప్రతి ఏటా రైతుకు రూ. 2లక్షల వరకు రుణమాఫీ, పంట నష్టం జరిగిన నెలరోజుల్లోనే రైతు ఖాతాలో బీమా జమచేస్తారన్నారు. వైసీపీ, టీడీపీ కూటమి కంటే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో బహుళ ప్రయోజనాలు కలిగిస్తాయని

తెలిపారు. విభజన అనంతరం అధికారం చేపట్టిన టీడీపీ, వైసీపీ రెండు ప్రభుత్వాలు మోదీ చేతిలో కీలుబొమ్మలుగా మారాయన్నారు. అందువల్లనే విభజన అంశాలు నెరవేరలేదన్నా రు. ఆంధ్రప్రదేశ్ అప్పుల ఊబి నుంచి గట్టెక్కాలంటే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. ఒక్కసారి కాంగ్రెస్‌పార్టీకి అవకవశమివ్వాలని ఆయన కోరారు. అలాగే మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభ అభ్యర్థిని షర్మిలారెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. రెండు మూడు రోజుల్లో ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా అభ్యర్థులను ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి, కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, గోగుల రమేష్, శివ, ధ్రువకుమార్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, అమర్‌నాథరెడ్డి, ఉత్తన&, చెన్నకేశవ, బాలం సుబ్బరాయుడు, వేమయ్య, వినయ్, రాజా, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర –రాజంపేట: నైతిక విలువలు పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు పిలుపునిచ్చారు. గురువా రం డి బి ఎన్ పల్లి ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహిం చారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాజంపేట మండల విద్యాశాఖ అధికారి రఘునాధ రాజు, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పిల్లలు విద్యుత్ తో పాటు వినయం తో కూడిన శీలం క్యారెక్టర్ పెంపొందించుకుంటేనే భవిష్యత్తులో మంచి పౌరులుగా ఉంటారని వారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు నేడు దేశంలో అత్యున్నతమైన సివిల్స్ పరీక్షల్లో ఎక్కువ స్థానాలు సంపాదించగలు

గుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య పిల్లలకి అందిస్తున్నా రని వాటిని అందరూ సక్రమంగా వినియోగించుకోవాలని ఈ సందర్భం గా వారు కోరారు. అలాగే చిన్న వయసులోనే పిల్లలు జీవితంలో ఒక లక్ష్యం నిర్దేశించుకుని ఆ లక్ష్యం కోసమే కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని . ప్రతి ఒక్కరు కూడా తల్లి తండ్రి గురువు దైవం ఈ సూత్రాన్ని ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా పాటించాలని, అప్పుడే మనం ఉన్నత స్థితికి చేరుకోవడానికి వీరందరూ మనకు ఉపయోగపడతారని ఈ సందర్భంగా పిల్లలకు తెలియజేశారు. అలాగే అన్ని తరగతుల్లో మొదటి రెండవ మూడవ స్థానాల్లో మంచి మార్కులు వచ్చిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయి లు సుబ్బయ్య, పాఠశాల ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం రెడ్డి, చంద్రారెడ్డి, మాదాలస గౌరీ, స్వర్ణలత పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-పులివెందుల: రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల ను గెలిపించాలని వైసీపీ మున్సి పల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి కోరారు. పట్టణ పరిధిలోని మున్సి పల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ ప్రతినిధ్యం వహిస్తున్న 16వ

వార్డులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా గడప గడప కలియతిరిగారు. ఈ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైసీప ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ సారధిగా పేరుగాంచిన వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన చారిత్రతక అవసరం ఉందన్నారు. మే 13వ తేదీన జరిగే సార్వతిక ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అలాగే కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని ఆయన విజ్ఞప్తిచేశారు. వైసీపీ నాయకుడు కొమెర హరనాథ్ మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పాలన అందించిన జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వైసీపీ అభ్యర్థుల విసయం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మరోసారి జగన్ ముఖ్యమంత్రి అయితే పులివెందుల ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.

కురవ సంఘం ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర – సుండుపల్లె : మండల కేంద్రంలో కురువ కుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహిం చడం జరిగింది.ఈ సమావేశా నికి రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి

సుగవాసి బాలసుబ్ర మణ్యం. ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నన్ను గెలిపించిన వెంటనే మీ సమస్యల పరిస్కారనికి కృషి చేస్తానని హామీఇచ్చారు. అలాగే కురవ లందరూ మండలంలో పెద్ద ఎత్తున మద్దతు తెలియజేసి పార్టీలో చేరి. టీడీపీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు మంగిరి రమణ య్య, రాజంపేట నియోజ కవర్గం కురవ సంఘం అధ్యక్షు లు గంతల చెన్నకృష్ణ, మండల అధ్యక్షులు ఎం.జయరామ్, ప్రధాన కార్యదర్శి సురేష్, జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్, వెంకటరమణ, శ్రీనివాసరాజు, శ్రీరాములు, వెంక టేష్, తదితర కురవ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాజంపేటకు తరలిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర – సుండుపల్లె: రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి పిలుపుమేరకు 14 గ్రామపంచా యతీ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు.సుమారు 200 కారుల కు పైగా వాహనాలలో భారీ కన్వాయ్ తో రాజంపేటకు 14 వందల మందికి పైగా భారీగా తరలివెళ్లారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండు సెట్లు రిటర్న్ అధికా రికి నామినేషన్ పత్రాలను ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి,దాఖలు చేశారు. వీరివెంట అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ సురేష్ బాబు, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి,గంటా నరహరి,పోలా శ్రీనివాసులు రెడ్డి,మాజీ ఎమ్మెల్యే,వైసీపీ నాయకులు రెడ్డప్పగారి రమేష్ రెడ్డి, సోదరుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, పర్యవేక్షణలో ఆరు మండలాలకు చెందిన పార్టీ మండల అధ్యక్షులు జేసీఎస్ కన్వీనర్లు,సర్పంచులు ఎంపీటీ సీలు జడ్పీటీసీలు సచివాలయ కన్వీన ర్లు, గృహ సారదులు,అన్ని మండలాల వైసీపీ పార్టీ నాయకులు,అభిమానులు కార్యకర్తలు,మహిళలు యువత భారీ ఎత్తున పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : చంద్ర బాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి అన్నారు గురువారం కడప నగరంలో రవీంద్ర నగర్ లో టిడిపి 40 కుటుంబాలు పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు తీవ్రంగా నష్టపోయారనరు. రాష్ట్రం బాగుపడా లంటే చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుం దనరు. వైసిపి అరాచక రచక పాలనలో ప్రజలు విసిగెత్తి పోయారనరు. ఈ కార్యక్రమం లో గోవర్ధన్ రెడ్డి,హరి ప్రసాద్, దుర్గ ప్రసాద్,,బొమ్మిశెట్టి చంద్రా,, నాగుల రవి కుమార్,ఎద్దుల రవి,పెద్ద పుత్తా సుబ్బా రెడ్డి,, చెన్నంశెట్టి మురళీ , వసిగండ్ల రాయుడు, అఫ్సర్ ఖాన్,, యూనూస్... భానూ,, సురేష్ తదితరులు పాల్గొన్నారు. దాదాపు 40 కుటుంబాల వారు శ్రీనివాస రెడ్డి సమక్షంలో టీడీపీ లో చేరారు.